# అప్పగింతలు. ముసునూరి పేరయ్యశాస్త్రి

**కూతురి పెళ్లి కుదిరిందనగానే ఆ దంపతులిద్దరూ తృప్తిగా ఊపిరి పీల్చుకోలేక పోతున్నారు.**

కాబోయే అల్లునివైపు చూశారు.

కుర్రాడు అందంగా, నెమ్మదస్థునిలాగే ఉన్నాడు. కూతురివైపు చూశారు. కుందనపుబొమ్మ. ఒకత్తే కూతురు. అడుగులకు మడుగులొత్తి మరీ పెంచారు. ఇరవై సంవత్సరాలుగా తమ కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ నీడలా వెంటాడుతూ రేపు మరో యింటి పిల్లగా వెళ్లిపోతుందనికాదు వారి బాధ.



కాబోయే అల్లుడు తమ గారాలపట్టినెలా చూస్తాడోనన్నది కాదు వారి దిగులు.

కట్నం సొమ్మెలా సంపాదించాలో - పెళ్లెలా చేయాలోనన్నది కాదు వారి బెంగ.

భార్య వైపు బేలగా చూశాడు గోపాలరావు. భర్త వైపు దిగులుగా చూసింది హైమవతి. ఇద్దరి చూపుల్లో ఎన్నో అనుమానాలు... ఎన్నో భావాలు.

ముందు హైమవతి తేరుకున్నది. కంగారుపడింది. నిశ్చిత తాంబూలాలు పుచ్చుకొంటున్న తరుణంలో ఏమిటి ఈ వైపరీత్యం?

"ఇదిగో, మీరు బజారుకెళ్లి సామాన్లు తీసుకురండి. వియ్యాల వారిక్కడే భోజనాలు చేసి వెడతారు" అంది హైమవతి.

గోపాలరావు ఉలిక్కిపడి అలాగే అని బయటకు వెళ్లాడు. పెళ్లికొడుకు రవి తల్లి దండ్రులు కాబోయే కోడలితో కబుర్లాడుతున్నారు. తర్వాత, 'వదినగారూ ఊళ్లో తెలిసిన వాళ్లున్నారు. ఒకసారి వెళ్లొస్తాం' అని వియ్యాలవారు వెళ్లారు.

రవి, పద్మ కబుర్లలో పడ్డారు. హైమవతి హడావిడిగా తిరుగుతోంది గానీ కాళ్లాడటం లేదు. పని మనిషికి పనులు పురమాయిస్తున్నదే గానీ ఆమెకు స్థిమితంగాలేదు. మామూలు మనిషిలా తిరుగుతున్నదే గానీ కాళ్లల్లో నిస్సత్తువ అవహిస్తోంది.

తను అనుకొంటున్నది కాబోయే అల్లుడితో చెప్పాలని - అతని దగ్గర మాట తీసుకోవాలని ఆమెకు ఆరాటంగా వుంది. అతనికెలా చెప్పాలో తెలియక అవస్థ పడుతోంది. ఆ ఒక్కమాటా తీసుకుంటేగానీ మనసు తేలిక పడేలా లేదు. అయనొస్తే అసలు కుదరదు.

అలా ఆలోచిస్తూ గదిలోకి వచ్చింది. కాబోయే జంట కబుర్లు చెప్పుకుంటున్నారు. వారి దగ్గరకు వెళ్లినిలబడింది. ఆమెకు కాళ్లు వణుకుతున్నాయి. గొంతు తడారిపోతున్నది.

"ఏమిటమ్మా" అడిగింది పద్మ.

హైమవతి రవివైపు చూసింది బెదురుగా. "మీరేదో చెప్పాలనుకొంటున్నారు. చెప్పండి, అన్న రవి అత్తగారి కళ్లల్లో కన్నీరు చూసి ఆశ్చర్యపోయాడు.

"ఏమిటమ్మా!" పద్మ బిక్కముఖం వేసింది.

హైమవతి ధైర్యం తెచ్చుకొని - కళ్లు తుడుచుకొని "బాబూ! నువ్వు నాకో



ఎండుటాకులు పడి నలిగిపోతున్న శబ్దం.

ఎవరు?

ఈ నిర్మానుష్య ప్రదేశంలో ఎవరు?

అతని ప్రశ్నకు కొద్దిక్షణాల్లోనే సమాధానం దొరికింది. దూరంగా చెట్లగుబురులో ఎవరిదో ఆకారం నడిచిపోతోంది. అతను చప్పున లేచి వేగంగా అటువరిగెత్తాడు.

తన కాళ్ళకింద ఎండుటాకులు పడి శబ్దం చేయకుండా జాగ్రత్తపడుతూ ఆ ఆకారాన్ని నిశ్శబ్దంగా అనుసరించసాగాడు. చెట్ల గుబురులోంచి సన్నగా పడుతున్న వెన్నెల వెలుగులో ఆ ఆకారం ఎవరిదో తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ వెంబడిస్తున్నాడు. నడుముకు వేలాడుతున్న పిడిబాకు మీద ఒక చెయ్యి సిద్ధంగా వుంది. కొద్ది సేపట్లోనే ఆ ఆకారం ఎవరిదో అతనికి తెలిసిపోయింది.

మైలమ్మ!

నగ్నదేవత మైలమ్మ!

అతని ఆశ్చర్యాని కంతులేదు. వజ్రపాణి హవేలీదాటి బయటికి రాని మైలమ్మ ఆ హవేలీకి ఇంతదూరంలో ఈ నిర్మానుష్య ప్రదేశంలో ఎందుకు తిరుగుతున్నట్టు?

అంతవరకూ తన మనసును కలవరపెడుతున్న విషయాలన్నీ ఆక్షణంలో అతను పూర్తిగా మర్చిపోయాడు. అతని కళ్ళు స్థిరంగా వెనక్కి తిరిగి చూడకుండా సూటిగా ముందుకు నడిచిపోతున్న మైలమ్మనే చూస్తున్నాయి. ఆమె ఎవరో తెలిసిపోయాక పిడిబాకు మీదున్న అతని చెయ్యి నెమ్మదిగా పక్కకు జరిగిపోయింది.

అతనంతకు ముందు మైలమ్మ గురించి వినడమే తప్ప ఎన్నడూ చూడలేదు. అయితేనేం? ఎదురుగా నగ్నంగా నడిచిపోతున్న ఆ స్త్రీ మైలమ్మ కాకపోతే మరెవరు? అతను వడివడిగా అడుగులు వేస్తూ ఆమెకు బాగా సమీపంగా వచ్చేశాడు.

ఆమె అకస్మాత్తుగా ఆగిపోయి గిరుక్కున వెనక్కి తిరిగింది.

అతను ఆశ్చర్యంతో చటుక్కునాగిపోయాడు.

"నన్ను అనుసరించవద్దు....వెళ్ళిపో!"

తన కళ్ళలోకి గుచ్చినట్టుగా చూస్తున్న ఆమె కళ్ళు దివిటీల్లా వెలుగుతున్నాయి. అతను ఆశ్చర్యం నుంచి తేరుకుంటూ ఏదో అనబోయాడు.

"చిక్కుల్లో పడతావ్! నన్ననుసరించవద్దు....., వెళ్ళిపో!" ఆమె గొంతు పరమ